---

“అనురాధ, నా హృదయంలో నిదురించె చెలీ, కలలలోనే కవ్వించే సఖి”

నా హృదయంలో నిదురించే చెలి కలల లోనే కవ్వించే సఖి....

మయూరిపై వయ్యారిపై నేడే.. నటన మాడి నీవే.. నన్ను దోచినావే.. నా హృదయంలో నిదురించె చెలీ...

నీ కన్నులలోనా దాగేనులే వెన్నెలసోనా...

కన్నులలోనా దాగేనులే వెన్నెలసోనా.. చకోరమై నిను వరించి అనుసరించినానే.. కలవరించినానే.....

నా హృదయంలో నిదురించే చెలి కలల లోనే కవ్వించే సఖి..

మయూరిపై వయ్యారిపై నేడే.. నటన మాడి నీవే.. నన్ను దోచినావే.. నా హృదయంలో నిదురించె చెలీ...

నా గానములో నీవే... ప్రాణముగా పులకరించినావే.... ప్రాణముగా పులకరించినావే....

పల్లవిగా పలుకరించరావే.. పల్లవిగా పలుకరించరావే..

నీ వెచ్చని నీడ వెలసెను నా వలపుల మేడ...

వెచ్చని నీడ వెలసెను నా వలపుల మేడ.... నివాళితో చేయి చాచి ఎదురుచూచినానె నిదుర కాచినానే...

నా హృదయంలో నిదురించే చెలి కలల లోనే కవ్వించే సఖి..

మయూరిపై వయ్యారిపై నేడే.. నటన మాడి నీవే.. నన్ను దోచినావే.. నా హృదయంలో నిదురించె చెలీ...

www.telugulyrics.org